క్లుప్తంగా

మున్సిపల్ సమావేశంలో నాలుగు తీర్మానాలు



మాట్లాడుతున్న కమిషనర్

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొత్తం నాలుగు అంశాలను సభ్యులు ఆమోదించారు. క్యాతనపల్లి రైల్వేగేట్‌కు రెండు వైపులా గ్రీన్‌షెడ్ ఏర్పాటుకు రూ.లక్ష వెచ్చించేందుకు ఆమోదం తెలిపారు. చెత్త సేకరణకు కొనుగోలు చేసిన 18 స్వచ్ఛ ఆటోలు, 3ట్రాక్టర్లకు ట్యాక్స్ చెల్లించేందుకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.లక్ష, స్వచ్ఛ ఆటోల సర్వీసింగ్ కోసం రూ.లక్ష 50వేలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, వైస్‌చైర్మన్ సాగర్‌రెడ్డి, మేనేజర్ నాగరాజు, ఏఈ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం వాయిదా

చెన్నూర్: పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించాల్సిన తైబజార్ వేలం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మున్సిపాల్ కమిషనర్ గంగాధర్ తెలిపారు. వేలానికి ఎవరూ హాజరు కాని పక్షంలో తాత్కాలికంగా వాయిదా వేసి, ఈ నెల 31న మధ్యాహ్నం 12గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ముందుగా రూ.5వేలు చెల్లించి వేలం దరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ఏఐటీయూసీ బాయిబాట



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

జైపూర్: మండలంలోని ఇందారం ఐకే1ఏ గని, ఐకే-ఓసీపీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాయిబాట కార్యక్రమం నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు శంకర్‌రావు నేతృత్వంలో నాయకులు గనిలో పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. గనిలో టింబర్‌మెన్ డిపార్టుమెంట్‌లో రోజుకో కొత్త వ్యక్తి చేరడం మూలంగా, కార్మికులకు పని విధానం తెలియడం లేదని, క్యాంటీన్లో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, కార్మికులకు విశ్రాంతి గదులు, సామగ్రి భద్ర పర్చుకోవడానికి బాక్సులు సరిగ్గా లేవని, కార్మికులు బైక్స్ నిలుపుకోవడానికి సరైన స్థలం లేదని ప్రత్యేకంగా షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో స్వామి, శ్యాం, కృష్ణమూర్తి, రవి, జీవన్‌రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని కాలేజీరోడ్డులో గల వృద్ధుల డేకేర్ సెంటర్‌లో బుధవారం డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 150మందికి పైగా ప్రజలు బీపీతో పాటు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించుకోగా, అవసరమైన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేశ్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరించాలి



పట్టుకున్న వాహనాలు

శ్రీరాంపూర్: పోలీసులు చేపట్టే శాంతి భద్రత చర్యలకు ప్రజలు సహకరించాలని శ్రీరాంపూర్ సీఐ రాజు తెలిపారు. శ్రీరాంపూర్ ఆర్కే 6కొత్త రోడ్‌లో బుధవారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలు నివారించవచ్చన్నారు. కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సరైన పత్రాలు లేని వావాహనాలను కొనుగోలు చేయొద్దని, మైనర్లుకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో దొరికితే కఠిన చర్యలు తప్పవన్నారు. హెల్మెట్, సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 48బైక్‌లు, రెండు ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. కార్యక్రమంలో జైపూర్ ఎస్సై రామకృష్ణ, భీమారం ఎస్సై సుధాకర్, శ్రీరాంపూర్ పోలీసులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా!



దండేపల్లి: మండలంలోని వెల్గనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫేర్‌వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉత్సాహంగా.. ఉల్లాసంగా పాల్గొని, ఆడి పాడి ఎంజాయ్ చేశారు.

వీడ్కోలు సమావేశం

బెల్లంపల్లి: స్థానిక బజారు ఏరియా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. దురలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టిసారించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



అలరించిన నృత్యాలు



జన్నారం: మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫేర్‌వేల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం జాడి మురళి, ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లేష్, సర్పంచ్ తార, ఎంపీటీసీ పోశవ్వ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడ్కోలు వేడుకలు



మంచిర్యాలఅర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వీడ్కోలు వేడుకలు అలరించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం దుర్గయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన విద్యార్థుల సంబురం

కాసిపేట: స్థానిక తెలంగాణ మోడల్‌స్కూల్, జిల్లా పరిషత్ దేవాపూర్, ముత్యంపల్లి, కేజీబీవీ పాఠశాలల్లో బుధవారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య, దేవాపూర్ ప్రధానోపాధ్యాయుడు దామోదర్‌రెడ్డి, ముత్యంపల్లి ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు అహ్మద్‌పాషా, లచ్చన్న, రాజేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఫేర్‌వెల్ సందడి



చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పది విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు బుధవారం వీడ్కోలు పలికారు. హెచ్‌ఎం, ఎంఈవో రాధాకృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలన్నారు. అనంతరం విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేశారు. ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ బాపు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల 14వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి నీలిమ మాట్లాడుతూ.. చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు చదువే ఆభరణమని అన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ, జిల్లా గిరిజన క్రీడల శాఖ అధికారి బండ జీవరత్నం, ప్రధానోపాధ్యాయుడు రమేశ్ చందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

కోటపల్లి: పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రత్యేకాధికారి హరిత సూచించారు. కోటపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం వార్షికోత్సవం నిర్వహించారు. చిన్ననాటి నుంచే బాగా చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకరావాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, భారతి, వసంత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్‌వో

ప్రజాహిత కార్యక్రమాలు విస్తృతం చేయాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి: ప్రజాహిత సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృతం చేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లిలోని పద్మశాలి భవన్‌లో బుధవారం జనహిత సేవా సమితి 6వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ నిరంజన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు, జనహిత సభ్యులు పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో హోమం నిర్వహించగా ఎమ్మెల్యే చిన్నయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలను సల్లంగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, వ్యాపారి అజయ్‌కుమార్ లోయ, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ఆటలను ప్రోత్సహించేందుకే క్రీడాప్రాంగణాలు

నెన్నెల: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకే క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే చిన్నయ్య తెలిపారు. మండలంలోని చిత్తాపూర్‌లో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆటల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని, శారీరక ధృడత్వం పెరుగుతుందన్నారు. గ్రామీణ క్రీడాకారులను బయటకు తీయడానికి ఈ క్రీడాప్రాంగణాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన 49వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, సర్పంచ్ బత్తిని పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం చేయండి

మందమర్రిరూరల్: వచ్చే నెల 2నుంచి చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే భట్టి విక్రమార్క పాదయాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐఎన్టీయూసీ ఆఫీస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని ఆరోపించారు. పార్లమెంట్‌లో అదాని అక్రమాలపై నిలదీసినందుకే ప్రధాని మోడీ రాహుల్‌గాంధీపై వేటు విధించారని మండిపడ్డారు. కాంగ్రెస్ బలోపేతానికి పార్టీ శ్రేణులు శ్రమించాలని, ఎన్నికలకు తక్కువ సమయం ఉందని తెలిపారు. సమావేశంలో గండ్ర సుజాత, టీపీసీసీ సభ్యులు నూకల రమేష్, రఘునాథరెడ్డి, రహమాన్, కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, ఉపేందర్‌గౌడ్, నీలయ్య, రజని తదితరులు ఉన్నారు.

'ఏకపక్షంగా కమ్మ సేవాసమితి ఎన్నిక'

మంచిర్యాలటౌన్: మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కమ్మ సేవా సమితి కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం మంచిర్యాలలో ఏకపక్షంగా ఎన్నుకున్నారని, దీనిని మెజారిటీ సభ్యులు ఆమోదం తెలపలేదని కమ్మ సేవా సమితి సభ్యులు మేక వరప్రసాద్, ముక్కామల జగదీశ్, మల్లికార్జునరావు, మురళీధర్, జగన్మోహన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం నుంచి మెజారిటీ సభ్యులు వెళ్లిపోయిన తరువాత ఉన్నవారే కమిటీగా ప్రకటించుకున్నారని, అందరికి ఆమోదం అయ్యే కమిటీని త్వరలోనే ఎన్నుకోనున్నట్లు తెలిపారు.

మన ఊరు–మన చెట్లు పుస్తకావిష్కరణ

దండేపల్లి: మండలంలోని వెల్గనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రచించిన 'మనఊరు–మన చెట్లు' పుస్తకాన్ని బుధవారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. మండల నోడల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నచిన్న కథలు, కవిత్వాలు రాయడంతో వారిలో రచనా శక్తి పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య, హెచ్‌ఎం గాయిత్రీ, విద్యాకమిటీ చైర్మన్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

చెన్నూర్/జైపూర్: ప్రస్తుత కాలంలో ఆన్‌లైన్ మోసాలు ఎక్కువయ్యాయని, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఎస్సై సౌజన్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాల, బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు పూర్తిగా నిర్మూలించాలని, డయల్ 100, షీ టీమ్‌లను వినియోగించుకోవాలని జైపూర్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. మండలంలోని ఇందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డయల్ 100, షీ టీమ్, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఇంటింటా సర్వేపై శిక్షణ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): స్వచ్ఛభారత్ మిషన్ రెండో విడతలో భాగంగా బుధవారం మండలంలో టీకానపల్లి గ్రామ పంచాయతీలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, వీఓఏలు, ఎఫ్‌ఏలకు అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా సర్వేపై శిక్షణ ఇస్తూ, సర్వేలో సేకరించాల్సిన అంశాలపై వివరించారు.

వీవోఏల నియోజకవర్గ కమిటీ ఎన్నిక

చెన్నూర్: పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం జిల్లా గౌరవ అధ్యక్షుడు లింగంపల్లి వెంకటేశ్, జిల్లా అధ్యక్షుడు జంబోజు వెంకటేశ్, రాష్ట్ర నాయకులు కుంటాల కుమార్, రాములు అధ్యక్షతన వీవోఏల నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వీవోఏల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అనంతరం చెన్నూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్, అధ్యక్షులుగా గౌరీ, ప్రధాన కార్యదర్శిగా సిరిపురం శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా భాగ్యలక్ష్మి, కోశాధికారిగా మమత ఎన్నికయ్యారు.

వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక

మందమర్రిరూరల్: మండలంలోని అందుగులపేట గ్రామానికి చెందిన పలువురు మహిళలు బుధవారం వైఎస్సార్‌టీపీలో చేరగా ఆ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ బెజ్జంకి అనిల్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాశీ సతీష్, ప్రధాన కార్యదర్శి మహేష్, చెన్నూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నగేష్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

కాసిపేట: విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి జీవితంలో అనుకున్న లక్ష్యం చేరుకోవాలని దేవాపూర్ ఎస్సై విజయేందర్ తెలిపారు. మండలంలోని దేవాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ బాలకిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భీమారం: మండలంలోని కాజిపల్లిలో రూ.22లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం గొర్రెలు, మేకలు పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దాడి తిరుపతి, ఎంపీటీసీ పెద్దల రూప, బీఆర్‌ఎస్ నాయకులు పెద్దల బాపు, చంద్రశేఖర్, మేడ రవీందర్, గోదారి బానేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మంచిర్యాలటౌన్/దండేపల్లి/చెన్నూర్/చెన్నూర్ రూరల్: జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడ కొనసాగుతుంది. పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిరు ధాన్యాల ప్రాముఖ్యతను కిశోర బాలికలకు వివరించారు. విద్యార్థినులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత,దండేపల్లిలో సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, చెన్నూర్‌రూరల్ మండలంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, పాల్గొనగా ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు బుధవారం భూమిపూజ చేశారు. 26వ వార్డులోని కోదండ రామాలయం వద్ద రూ.30లక్షలు, 15వ వార్డులో రూ.30లక్షలు, 13వ వార్డులో రూ.30లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్‌తో అభివృద్ధి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వార్డు కౌన్సిలర్లు సిరికిండ పద్మ, నాంపల్లి మాధవి, శ్రీరాముల సుజాత, నల్ల శంకర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పల్లపు తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

నస్పూర్: పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. శ్రీరాంపూర్‌లోని 5వ వార్డులోని కొత్తరోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద బుధవారం ఆయన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలి

పాతమంచిర్యాల: పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఇర్సుల్ల శ్రీలత డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే నివాసం వద్ద బుధవారం ఎమ్మెల్యే దివాకర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పశుమిత్ర సంఘ సభ్యులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ పాల్గొన్నారు.

'నేరుగా ఎదుర్కోలేకనే ఆరోపణలు'

వేమనపల్లి: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను నేరుగా ఎదుర్కోలేకనే మహిళను అడ్డం పెట్టుకుని చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని నేతకాని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి గోపాల్ అన్నారు. స్థానిక కులసంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను ఖండించారు. కార్యక్రమంలో మధునయ్య, ధర్మయ్య, ప్రవీణ్, ప్రేమ్, కల్యాణ్, రాకేష్ పాల్గొన్నారు.

'ఆరోపణలు అవాస్తవం'

మంచిర్యాలటౌన్: బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని ఇదంతా కొందరు కావాలనే ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆరిజన్ డెయిరీ రైతులను మోసం చేసిందని, దీనిపై ఎమ్మెల్యే రైతులకు అండగా నిలిచినందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, శేఖర్, సాయి, పవన్, నవీన్ పాల్గొన్నారు.

'బెల్లంపల్లి ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి'

ఎమ్మెల్యే చిన్నయ్యపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పోలీసులు విచారణ జరిపి వెంటనే కేసు నమోదు చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లావణ్య, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వప్నరాణి, లక్ష్మి, లలిత, సంధ్య పాల్గొన్నారు.

ఆర్కే 6 గనిపై చండీయాగం

శ్రీరాంపూర్: ఆర్కే 6 గనిపై చండీయాగం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వసంత ఉగాది నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ నెల 22న ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం గని ప్రాంగణంలోని మైసమ్మ ఆలయం వద్ద చండీయాగాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్(పీపీ) జీ వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం(కార్పొరేట్) కే గురువయ్య, శ్రీరాంపూర్ జీఎం బీ సంజీవరెడ్డి హాజరై యాగంలో పూర్ణాహుతి ఘట్టంలో పాల్గొన్నారు. కార్మికులకు, అధికారులకు అంతా శుభం కలుగాలని కోరుతూ గనిపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ యాగం, ఇతరపూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం జాన్‌ఆనంద్, ఏరియా ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు, గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ ఈ.తిరుపతి, సేఫ్టీ అధికారి కాదాసి శ్రీనివాస్, పిట్ ఇంజనీర్ శ్యాంకుమార్, సంక్షేమ అధికారి సునిల్‌కుమార్, ఇంజనీర్ మహేశ్, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పిట్ సెక్రెటరీ చిలుముల రాయమల్లు, నాయకులు వెంగళ కుమారస్వామి, పెట్టం లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు సంగం సదానందం, చిలుక రాంచందర్‌లు పాల్గొన్నారు.



పాల్గొన్న డైరెక్టర్, జీఎం ఇతర అధికారులు

కరాటే బెల్ట్ గ్రేడింగ్ ప్రోగ్రాం

మంచిర్యాలఅర్బన్: స్థానిక నారాయణ పాఠశాలలో కియో జపాన్ సోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ట్రైనింగ్ క్యాంపెయిన్ బెల్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. స్థానిక ఎస్సై ఉదయ్‌కిరణ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల కరాటే విన్యాసాలు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజ జీవితంలో విద్యతో పాటు ఆత్మరక్షణ కూడా అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిత, కియో జపాన్ ఇండియా చీఫ్ అండ్ అసోసియేషన్ రిఫరీ జహంగీర్, కరాటే మాస్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



బెల్ట్‌లు సాధించిన విద్యార్థులతో ఎస్సై ఉదయ్‌కిరణ్

పనుల పరిశీలన

నస్పూర్: పట్టణ పరిధిలోని సీతారాంపల్లి గోదావరి నది వద్ద గల ఇంటెక్‌వెల్ నుంచి సీసీసీ జీఎల్‌డబ్ల్యూఎస్‌ఆర్ (గ్రౌండ్ లెవల్ వాటర్ స్టోరేజ్ రిజర్వాయర్) వరకు సింగరేణి సంస్థ నూతనంగా ఏర్పాటు చేస్తున్న తాగు నీటి సరఫరా పైపులైన్ పనులను మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, సింగరేణి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సీసీసీ కార్నర్ నుంచి సీసీసీ సింగరేణి గెస్టహౌజ్ వరకు సుమారు రూ.4కోట్ల నిధులతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి సివిల్ ఈఈ సత్యనారాయణ, పబ్లిక్ అండ్ హెల్త్ డీఈ శ్రీనివాస్, ఏఈ మధులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న ప్రభాకర్